
గురువారం 4-4-2024


'ప్రభుత్వ పథకాలు మరింత వేగంగా మారుమూల పల్లెలకు వెళ్లాలి'

సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 12+6 వెల: ₹ 5.50

సంపుటి: 17 సంచిక: 12

SIMULTANEOUSLY PRINTED AT RAJAMAHENDRAVARAM | VIJAYAWADA | BANGALORE | CHENNAI | DELHI | HYDERABAD | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL

12th ANNIVERSARY

upto 61% off





"T&C Apply

లక్కీ పండుగలు

ఉగాది, రంజాన్ వార్షికోత్సవ ఆఫర్లు

LUCKY® shopping mall

women | men | kids

ఈ ఆఫర్లు లక్కీ అన్నీ బ్రాంచెస్ లో వర్తించును..

JAGADAMBA CENTRE- GOPALAPATNAM- DABA GARDENS- GAJUWAKA- ANAKAPALLE- PEDDAPURAM- PAYAKARAOPETA(TUNI)- MARKAPURAM

Fancy Sarees



5 pcs	హ్యాండ్‌లూమ్ ప్రింటెడ్ శారీస్	₹ 249
5 pcs	దివ్య క్యాట్‌లాగ్ శారీస్	₹ 999
5 pcs	శ్రీకళ కాటన్ శారీస్	₹ 999
4 pcs	కావ్య కాటన్ శారీస్	₹ 499
4 pcs	గౌతమి కాటన్ శారీస్	₹ 699
4 pcs	ఇందిర శారీస్	₹ 999
4 pcs	రవిరాజ్ క్యాట్‌లాగ్ శారీస్	₹ 999
4 pcs	శ్రీ నగర్ కాటన్ శారీస్	₹ 599
3 pcs	కలంకారీ కాటన్ శారీస్	₹ 249
2 pcs	కైరా కాటన్ శారీస్	₹ 499
2 pcs	కోమల శిల్క్ శారీస్	₹ 749
2 pcs	సువర్ణ శిల్క్ శారీస్	₹ 899
2 pcs	శిల్పకళ బ్లౌజ్ వర్క్ శారీస్	₹ 1099
2 pcs	ఇక్కత్ శిల్క్ శారీస్	₹ 1299
2 pcs	మధుప్రియ శారీస్	₹ 1399
2 pcs	మోతి వర్క్ శారీస్	₹ 1299
2 pcs	రోజ్ మిల్క్ ఫ్యాన్సీ శారీస్	₹ 1499
2 pcs	పుష్కర బ్లౌజ్ వర్క్ శారీస్	₹ 1299
2 pcs	లైనా కాటన్ శారీస్	₹ 999
2 pcs	కుప్పడం పట్టు శారీస్	₹ 1499
~~₹ 999~~	ఎంబోజ్ పట్టు శారీస్	₹ 399

Sarwodaya Prints Meena Prints karishma upto 50% OFF

Pattu Sarees



₹ 599	డిజిటల్ గాగ్రా	~~₹ 1199~~
₹ 749	నారాయణపేట గాగ్రా	~~₹ 1499~~
₹ 1099	ఇక్కత్ పట్టుశారీస్	~~₹ 2199~~
₹ 1249	సాఫ్ట్ బుటా శారీస్	~~₹ 2499~~
2 pcs	ధరణి బ్రోకెట్ శారీస్	₹ 2599
2 pcs	శ్రీ చందన బ్లౌజ్ వర్క్‌శారీస్	₹ 3999
2 pcs	శ్రావ్య బ్రోకెట్ శారీస్	₹ 4999
2 pcs	ఐశ్వర్య పట్టు శారీస్	₹ 5999
2 pcs	గాయత్రి పట్టు శారీస్	₹ 6999
upto	డిజైనర్ గాగ్రాస్	40%
upto	డిజైనర్ వర్క్‌శారీస్	30%
upto	కోయంబత్తూర్ సాఫ్ట్ శిల్క్	50%


kash JOH RIVAAJ Ambica upto 30% off

Handlooms

1+1	లుంగీ	₹ 150
3 pcs	టవల్స్	₹ 199
4 pcs	నైటీస్	₹ 499
6 pcs	పెట్టీకోట్స్	₹ 499
5 pcs	డోర్ కర్టెన్స్	₹ 499
4 pcs	బెడ్ షీట్స్ 6x6	₹ 999



Textiles upto 30% OFF


MEN'S SMART OFFERS!
INDIAN TERRAIN
Shop 6999/- Get a Bag @ 299/-
KILLER
Shop 5999/- Get a Back Pack@ 99/-
U.S. POLO ASSN. SINCE 1890
Shop 6999/- Get a Bag @ 1/-
Levi's
Shop 9995/- Get 2000/- Off
MUFTI
Shop 7995/- Get 1000/- Off
BLACKBERRYS
Shop 6995/- Get 600/- Off
ROOKIES
Shop 2 Garmets Get 750/- Off
BLUE JERSEY
Buy 2@1699/-
OXEMBERG FORMALS
WHITE HOUSE
BUY 3 GET 15% OFF
LIVE IN SHIRTS Buy 1 Get 1 Free
LIVE IN COTTONS Buy 2 Get 30% Off
WALKER Jeans & Casuals Buy 2 Get 15% Off
OXEMBERG Casuals Buy 2 @ 1699/-
CUTE COTTOMS & SILVER STAG SHIRTS BUY 3 @ 1199/-
Summer Cool Tshirts BUY 4 @ 999/-
CNC Tshirts (or) Branded Track Pants @ 999/-
CNC T-SHIRTS BRANDED TRACK PANTS BUY 4 @ 999/-
BRANDED JEANS BUY 3 @ 1199/-
KID'S FABULOUS OFFERS!
1+1 & Many More Combo Offers
Special Offer 4 Night Dresses ₹ 999
WOMEN'S ELEGANT OFFERS!
6 లెగ్గింగ్స్ ₹ 499
2 నైట్ డ్రెసెస్ ₹ 799
6 టీ-షర్ట్స్ ₹ 499
2 ప్రజ్వాల సెట్ ₹ 1099
5 కుర్తీస్ ₹ 499
చుడిదార్స్ 30%
5 చున్నీస్ ₹ 199
3 డ్రస్ మెటీరియల్స్ ₹ 999
3 డ్రస్ మెటీరియల్స్ ₹ 1099
3 బోటమ్స్ ₹ 299
Jagadamba Centre
Gopalapatnam
Daba Gardens
Gajuwaka
Anakapalle
Peddapuram
Payakaraopeta(Tuni)
Markapuram
LUCKY®
shopping mall
women I men I kids
ఈ ఆఫర్లు లక్కీ అన్నీ బ్రాంచెస్ లో వర్తించును..

క్లుప్తంగా

నేడు టీజే నగరంలో శంకర్ మల్లిక్ ఎన్నికల ప్రచారం

కోటనందూరు: మండలంలోని టీజే నగరంలో గురువారం రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి దాడిశెట్టి రాజా తనయుడు శంకర్‌మల్లిక్ ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారని ఎంపీపీ లగుడు శ్రీనివాసు బుధవారం తెలిపారు. సాయంత్రం 4 గంటలకు గ్రామంలో ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేస్తారన్నారు. మండలంలోని ప్రజాప్రతినిధులు, వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

రేపు విద్యుత్ సరఫరాకు అంతరాయం

తుని: విద్యుత్ సబ్‌స్టేషన్ల నిర్వహణ, వైర్లపై ఉన్న చెట్ల కొమ్మల తొలగింపు కారణంగా శుక్రవారం పట్టణంలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ట్రాన్స్ కో ఈఈ కె.రత్నాలరావు బుధవారం తెలిపారు. పట్టణంలోని వీరవరపుపేట, రామకృష్ణాకాలనీ, ఉప్పరగూడెం, నూకాలమ్మ గుడి, కొత్త సూరవరం, సీతారాంపురం, ఆర్టీసీ కాంప్లెక్స్, డ్రైవర్స్‌కాలనీ, శ్రీనివాసాసెంటర్, రాజీవ్ గృహకల్ప, రెల్లికాలనీ తదితర ప్రాంతాల్లో ఉదయం 8 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు. తుని మండలం డి.పోలవరం సబ్‌స్టేషన్ పరిధిలోని పందివంపు, గండి, సీహెచ్ అగ్రహారం, కుమ్మరిలోవ, మరువాడ, ఆర్‌కే పాలెం గ్రామాల్లోనూ విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందన్నారు. వినియోగదారులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకుని సహకరించాలని ఆయన కోరారు.

కోటనందూరు మండలంలో...

కోటనందూరు: స్థానిక విద్యుత్ సబ్‌స్టేషన్‌లో వార్షిక మరమ్మతులు, విద్యుత్ లైన్లపై చెట్ల కొమ్మల నరికివేత కారణంగా శుక్రవారం పలు గ్రామాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని విద్యుత్ శాఖ డీఈఈ రత్నాలరావు బుధవారం తెలిపారు. కోటనందూరు రూరల్ సబ్‌స్టేషన్ పరిధిలోని ఉన్న అన్ని గ్రామాలకు ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకూ కరెంట్ ఉండదన్నారు. వినియోగదారులు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.


మజ్జిగ చలివేంద్రం ప్రారంభం



చలివేంద్రంలో మజ్జిగ పంపిణీ చేస్తున్న రెవెన్యూ సిబ్బంది

తుని రూరల్: వేర్వేరు ప్రాంతాల నుంచి వివిధ పనులపై మండల రెవెన్యూ కార్యాలయానికి వచ్చేవారి సౌకర్యార్థం మజ్జిగ చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్టు తహసీల్దార్ భరత్‌రెడ్డి తెలిపారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద రెవెన్యూ సిబ్బంది ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మజ్జిగ చలివేంద్రాన్ని బుధవారం ఆయన ప్రారంభించారు. ప్రస్తుత వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు మజ్జిగ చలివేంద్రాన్ని ఏర్పాటు చేసిన రెవెన్యూ సిబ్బందిని ఆయన అభినందించారు. ప్రజలు ఈ చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. డ్రైవర్ నజీర్, అటెండర్ లక్ష్మి ప్రజలకు మజ్జిగ సరఫరా చేశారు.

వేంకటేశ్వరస్వామి కల్యాణోత్సవాలకు శ్రీకారం



తునిలో స్వామివారి కల్యాణోత్సవాలకు పందిరి రాట వేస్తున్న పండితులు, మహిళలు

తుని: స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ ప్రాంతంలో వేంచేసిన ఏడు వారాల కల్యాణ వేంకటేశ్వర స్వామి దివ్య కల్యాణ మహోత్సవాలకు బుధవారం అంకురార్పణ చేశారు. ఆలయ కమిటీ, అర్చక స్వాముల ఆధ్వర్యంలో ముత్తైదువులతో శుభ ముహూర్తంలో పందిరి రాట వేశారు. స్వామి, అమ్మవార్ల ఉత్సవ విగ్రహాలను పల్లకిలో ఉంచి పట్టణంలో ఊరేగింపు నిర్వహించారు. తుని మండలం వెలమ కొత్తూరు నుంచి వచ్చిన చెట్టు భజన బృందం, పాయకరావుపేటకు చెందిన మహిళలు కోలాటంతో శ్రీవారి సేవలో పాల్గొన్నారు. శుక్రవారం స్వామి వారి కల్యాణం నిర్వహించనున్నట్టు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

యువతి అదృశ్యంపై కేసు

గండేపల్లి: యువతి అదృశ్యంపై కేసు నమోదు చేసినట్టు స్థానిక ఎస్సై ఎస్. రామకృష్ణ తెలిపారు. వివరాల్లోకి వెళితే..మండలంలోని ఎన్టీ రాజాపురానికి చెందిన యర్ర అప్పలనరస కుమార్తె సత్య మణికంఠ మంగళవారం తెల్లవారుజామున ఎవరికీ చెప్పకుండా ఇంటి నుంచి వెళ్లిపోయింది. ఆచూకీ లభించకపోవడంతో ఆమె తల్లి అప్పలనరస పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు కేసు నమోదు చేశారు.

పింఛన్లపై తప్పుడు ప్రచారం

జగ్గంపేట: సామాజిక పింఛన్ల పంపిణీని టీడీపీ అడ్డుకుంటోందంటూ ప్రభుత్వం తప్పుడు ప్రచారం చేస్తోందని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ఆ పార్టీ జగ్గంపేట ఎమ్మెల్యే అభ్యర్థి జ్యోతుల నెహ్రూ అన్నారు. జగ్గంపేటలో బుధవారం ఆయన విలేకర్ల సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ ఖజానాలో సొమ్ము నిండుకొందని, పింఛన్లు ఇచ్చే పరిస్థితిలో ప్రభుత్వం లేదని ఆరోపించారు.

సంక్షేమ సారథిని మళ్లీ గెలిపించండి



కాట్రావులపల్లిలో ఎన్నికల ప్రచారం చేస్తున్న తోట వాణి

- వైఎస్సార్ సీపీ జగ్గంపేట అభ్యర్థి తోట నరసింహం సతీమణి వాణి
- కాట్రావులపల్లిలో ఎన్నికల ప్రచారం

జగ్గంపేట: అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేసిన సంక్షేమ సారథి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిగా గెలిపించాలని వైఎస్సార్ సీపీ జగ్గంపేట నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి తోట నరసింహం సతీమణి తోట వాణి పిలుపునిచ్చారు. మండలంలోని కాట్రావులపల్లిలో బుధవారం ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పార్టీ శ్రేణులతో కలిసి గ్రామంలో ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం సాధించిన ప్రగతిని, అందించిన సంక్షేమ పథకాలను వివరించారు. వచ్చే ఎన్నికల్లో ప్రతిఒక్కరూ ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా తన భర్త తోట నరసింహాన్ని, కాకినాడ ఎంపీగా చలమలశెట్టి సునీల్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పిట్టా సుగుణరావు, పలువురు వైఎస్సార్‌సీపీ నేతలు పాల్గొన్నారు.

మీ వెంటే మేమంతా..

- వరుపుల సుబ్బారావుకు ముద్రగడ అనుచరుల మద్దతు
- వచ్చే ఎన్నికల్లో పార్టీ విజయానికి కృషి చేస్తామని హామీ



గిడజాంలో పార్టీ కండువాలు వేసుకుని సుబ్బారావుకు మద్దతు తెలుపుతున్న ముద్రగడ అనుచరులు

రౌతులపూడి: మండలంలోని గిడజాంలో మాజీ మంత్రి, కాపు ఉద్యమ నేత ముద్రగడ పద్మనాభం అనుచరులు బుధవారం వైఎస్సార్ సీపీ ప్రత్తిపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి వరుపుల సుబ్బారావుకు మద్దతు ప్రకటించారు. ముద్రగడ పద్మనాభం అరుచరులు వనిమిన వీరవెంకట సత్యనారాయణ, వనిమిన వెంకటరమణ, వనిమిన రాజా, గొర్లి చంద్రరావు, గొర్లి వెంకటేశ్వరరావు, గొర్లి అప్పారావు, వనిమిన సుబ్బలక్ష్మి, వనిమిన గంగాభవాని, వనిమిన కామేశ్వరితో పాటు సుమారు 20 కుటుంబాలు ఎమ్మెల్యే అభ్యర్థి వరుపుల సుబ్బారావు సమక్షంలో వైఎస్సార్ సీపీ కండువాలు వేసుకుని తమ మద్దతు తెలిపారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేసేందుకు కృషి చేస్తామని వెల్లడించారు. ఈ సందర్భంగా వరుపుల మాట్లాడుతూ గడిచిన ఐదేళ్లలో పేదలకు జరుగుతున్న మంచిని చంద్రబాబు జీర్ణించుకోలేకపోతున్నారని విమర్శించారు. అవ్వాతాతలు, అక్కచెల్లెమ్మలు, దివ్యాంగులపై దుర్మార్గంగా వ్యవహరించి, వారికిచ్చే పింఛన్లు సైతం ఇవ్వనీయకుండా టీడీపీ, జనసేన పార్టీలు అడ్డుకుంటున్నాయని మండిపడ్డారు. వచ్చే ఎన్నికల్లో ప్రతిపక్షాలకు తగిన బుద్ధి చెప్పాలని కోరారు. కార్యక్రమంలో శంఖవరం ఎంపీపీ పర్వత రాజబాబు, వైఎస్సార్ సీపీ నేత వాసిరెడ్డి జమీలు, మండల వ్యవసాయ సలహా కమిటీ చైర్మన్ వాసిరెడ్డి భాస్కరబాబు, డీసీసీబీ డైరెక్టర్ పులి మధు, సొసైటీ డైరెక్టర్ బండారు బైరాగి, గుమ్మరేగుల సర్పంచ్ రాపర్తి రామకృష్ణ, మాదాసు దొంగబాబు, గాది రాజుబాబు, కేదారిశెట్టి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల నిబంధనలు పాటించాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఈఆర్‌ఓ శ్రీనివాసరావు

ప్రత్తిపాడు రూరల్: రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు ఎన్నికల నియమావళి, నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని నియోజకవర్గ ఎన్నికల అధికారి (ఆర్‌ఓ) ఎ.శ్రీనివాసరావు అన్నారు. ప్రత్తిపాడు తహసీల్దార్ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల నేతలతో ఎన్నికల నియమావళిపై బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రాజకీయ నాయకులు ఎన్నికల ప్రచారానికి ముద్రించే కరపత్రాలపై వివరాలు కూడా ముద్రించాలన్నారు. లేకుంటే నోటీసులు జారీ చేసి చర్యలు తీసుకుంటామన్నారు. ప్రచారం, ప్రకటనల్లో కుల, మత, భాషా పరమైన అంశాలు, విద్వేషాలను రగిల్చే అంశాలు ఉండకూడదన్నారు. నిబంధనలు అతిక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ప్రత్తిపాడు, ఏలేశ్వరం, రౌతులపూడి తహసీల్దార్లు ఎస్.నరసింహరావు, వై.రంగారావు, సీహెచ్ విద్యావతి, ఏలేశ్వరం నగర పంచాయతీ కమిషనర్ కె. శివప్రసాద్, రాజకీయ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

77 మంది గ్రామ వలంటీర్ల రాజీనామా



అల్లిపూడిలో రాజీనామా పత్రాలను చూపిస్తున్న గ్రామ వలంటీర్లు



దానవాయిపేటలో పంచాయతీ కార్యదర్శికి రాజీనామా పత్రాలు అందజేస్తున్న వలంటీర్లు

కోటనందూరు: మండంలోని పలు గ్రామాలకు చెందిన 77 మంది గ్రామ వలంటీర్లు బుధవారం మూకుమ్మడిగా రాజీనామా చేశారు. వలంటీర్ల సేవలపై అడుగడుగునా ఆరోపణలు చేస్తున్న టీడీపీ నేతలు ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేసి పింఛన్ల పంపిణీని అడ్డుకోవడంతో మనస్థాపానికి గురై రాజీనామా చేసినట్టు తెలిపారు. రాజీనామా లేఖలను అధికారులకు సమర్పించారు. అల్లిపూడిలో సచివాలయం-1, 2 పరిధిలోని 35 మంది వలంటీర్లు, ఎస్సార్‌పేట సచివాలయ పరిధిలో అప్పలరాజుపేటకు చెందిన 10 మంది, ఎస్సార్‌పేటకు చెందిన 14 మంది, ఇందుగపల్లి సచివాలయ పరిధిలో ఇందుగపల్లికి చెందిన 10 మంది, టీజే నగరానికి చెందిన 8 మంది వలంటీర్లు స్వచ్ఛందగా రాజీనామా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం జగన్ మోహన్‌రెడ్డి తీసుకొచ్చిన సచివాలయ వ్యవస్థతో వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులకు పింఛను అందజేయడంతో పాటు 50 కుటుంబాలకు ప్రభుత్వ సేవలు అందించే భాగ్యం కలిగిందన్నారు. ప్రతిపక్ష నేత చంద్రబాబు వలంటీర్ వ్యవస్థపై విషం చిమ్ముతూ ఈసీకి ఫిర్యాదు చేయడం దారుణమన్నారు. టీడీపీ నేతల తీరుకు నిరసనగానే రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. పింఛనుదారులు ఇప్పుడు పింఛన్లు తీసుకునేందుకు ఎన్నో ఇబ్బందులు పడాల్సిన దయనీయ పరిస్థితులు నెలకొన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల్లో జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా , దాడిశెట్టి రాజాను ఎమ్మెల్యేగా గెలిపించేందుకు సైనికుల్లా పని చేస్తామని ప్రకటించారు. వైఎస్సార్ సీపీ మరోసారి అధికారంలోకి వస్తే పింఛన్లతో పాటు అన్ని సంక్షేమ పథకాలు నేరుగా ఇంటికే అందుతాయని తెలిపారు.

55 మంది వలంటీర్ల రాజీనామా

తొండంగి: మండలంలో 55 మంది గ్రామ వలంటీర్లు బుధవారం స్వచ్ఛందంగా రాజీనామా చేశారు. టీడీపీ నేతలు వలంటరీ వ్యవస్థపై కక్ష కట్టి ఈసీకి ఫిర్యాదు చేయడం ద్వారా పింఛన్ల పంపిణీని అడ్డుకోవడాన్ని నిరసిస్తూ దానవాయిపేట సచివాలయ పరిధిలో 19 మంది, ఎ.కొత్తపల్లి సచివాలయ పరిధిలో 36 మంది వలంటీర్లు రాజీనామా చేశారు. ఈ మేరకు పంచాయతీ కార్యదర్శులు సీహెచ్ అప్పారావు, రాజబాబులకు రాజీనామా పత్రాలు అందజేశారు. వచ్చే ఎన్నికల్లో సీఎం జగన్‌మోహన్ రెడ్డి, మంత్రి దాడిశెట్టి రాజా విజయానికి కృషి చేస్తామని ప్రకటించారు.

నేటి నుంచి సచివాలయాల్లో పింఛన్ల పంపిణీ

కోటనందూరు: మండల వ్యాప్తంగా గ్రామ సచివాలయాల్లో గురువారం నుంచి సామాజిక పింఛన్ల పంపిణీ చేయనున్నట్టు ఎంపీడీఓ జయమాధవి బుధవారం తెలిపారు. గురు, శుక్ర, శని వారాల్లో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 7 గంటల వరకూ పింఛన్ల పంపిణీ చేస్తారన్నారు. దివ్యాంగులు, నడవలేని వృద్ధులకు, డయాలసిస్ పేషెంట్లకు ఇంటి వద్దే పింఛను అందిస్తారని ఎంపీడీఓ వివరించారు. పింఛను లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

పోస్టల్ బ్యాలెట్ జారీపై అవగాహన



పోస్టల్ బ్యాలెట్ జారీపై సిబ్బందికి శిక్షణ ఇస్తున్న ఏఈఆర్వో భరత్‌రెడ్డి

తుని రూరల్: సార్వత్రిక ఎన్నికల విధుల్లో పాల్గొనే వివిధశాఖల అధికారులు, ఉద్యోగులకు పారదర్శకంగా పోస్టల్ బ్యాలెట్ జారీ చేయాలని ఏఈఆర్వో, తుని తహసీల్దార్ భరత్‌రెడ్డి సూచించారు. స్థానిక తుని తహసీల్దార్ కార్యాలయంలో తుని, తొండంగి, కోటనందూరు మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లకు, సహాయకులకు బుధవారం పోస్టల్ బ్యాలెట్ జారీపై అవగాహన కల్పించారు. పోస్టల్ బ్యాలెట్ జారీలో అనుసరించాల్సిన విధి విధానాలను ప్రయోగాత్మకంగా వివరించారు. కేంద్ర ఎన్నికల కమిషన్ ఎన్నికల విధులు నిర్వహించే ఉద్యోగులకు, అత్యవసర సేవలు అందించే వర్గాలకు పోస్టల్ బ్యాలెట్ సదుపాయాన్ని కల్పించిందన్నారు. ఈ అవకాశాన్ని ఆయా వర్గాలు సద్వినియోగం చేసుకునేందుకు వీలుగా ఈ నెల 15వ తేదీ వరకూ పోస్టల్ బ్యాలెట్ కోసం వివరాలు నమోదు చేసుకోవాలన్నారు. ఆ వివరాల నమోదుపై తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. కోటనందూరు, తొండంగి తహసీల్దార్లు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

నేటి నుంచి ఆర్బీకేల ద్వారా ధాన్యం కొనుగోలు



ఏలేశ్వరంలో ధాన్యం కొనుగోలు బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న అధికారులు

ఏలేశ్వరం: ప్రస్తుత రబీ సీజన్‌లో రైతులు పండించిన ధాన్యాన్ని గురువారం నుంచి గ్రామాల్లోని రైతు భరోసా కేంద్రాల ద్వారా కొనుగోలు చేస్తామని తహసీల్దార్ వై.రంగారావు తెలిపారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఏఓ బి.జ్యోతి అధ్యక్షతన ఆర్బీకేల ద్వారా ధాన్యం కొనుగోలుపై బుధవారం ఆర్బీకే సిబ్బంది, వీఆర్వోలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024–25 ఏడాదికి గాను ఆర్బీకేల ద్వారా ధాన్యం కొనుగోలు ప్రారంభిస్తామన్నారు. రైతులు తమ ధాన్యాన్ని కనీస మద్దతు ధరకు అమ్ముకోవాలని సూచించారు. ఆర్బీకేల వద్ద గోనే సంచులు, వేయింగ్ మెషీన్లు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఏఓ జ్యోతి మాట్లాడుతూ ఏ గ్రేడ్ రకం ధాన్యం (75 కేజీల బస్తా) రూ.1652, 100 కేజీల బస్తా రూ.2203, సాధారణ రకం 75 కేజీల బస్తా రూ.1637, 100 కేజీల బస్తాకు రూ.2183 చొప్పున ప్రభుత్వం కనీస మద్దతు ధర నిర్ణయించిందన్నారు. ధాన్యం తేమ 17 శాతం మించకూడదన్నారు. అనంతరం ధాన్యం కొనుగోలు బ్రోచర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆర్బీకే సిబ్బంది, వీఆర్వోలు, సహకార సంఘాల సిబ్బంది పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలుపై సిబ్బందికి శిక్షణ

తుని రూరల్: రబీ ధాన్యం కొనుగోలులో ప్రమాణాలు పాటించాలని, రైతులు పండించిన ప్రతి గింజనూ కొనుగోలు చేయాలని తహసీల్దార్ భరత్‌రెడ్డి సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఏఓ బి.అశోక్‌కుమార్ అధ్యక్షతన టెక్నికల్ అసిస్టెంట్లు, డేటా ఆపరేటర్లు, వీఏఏలకు ధాన్యం కొనుగోలుపై శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ ప్రభుత్వ మార్గదర్శకాలు, నియమ నిబంధనలకు అనుగుణంగా రబీలో పండించిన ధాన్యాన్ని సేకరించాలన్నారు. తుని మండలంలోని తేటగుంట, హెచ్.కొత్తూరు (హంసవరం-2) గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో ఏఈఓ పి.జగ్గప్పారావు, టెక్నికల్ అసిస్టెంట్లు, డేటా ఆపరేటర్లు, వీఏఏలు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలుపై అవగాహన

గండేపల్లి: ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకునేలా చూడాలని మండల వ్యవసాయాధికారి డీడీఏ హరి సిబ్బందికి సూచించారు. స్థానిక వ్యవసాయ శాఖ కార్యాలయంలో బుధవారం రబీ ధాన్యం సేకరణపై సిబ్బందికి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు గురువారం నుంచి మండలంలో తొమ్మిది ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం సేకరిస్తామన్నారు. ఎన్నికల నిబంధనలు పాటిస్తూ ధాన్యం కొనుగోలు చేయాలని తహసీల్దార్ చిరంజీవి సూచించారు. రెవెన్యూ, వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీలో 100 మంది చేరిక



శంఖవరంలో పార్టీలో చేరిన వారికి కండువాలు వేస్తున్న ఎంపీపీ పర్వత రాజబాబు

శంఖవరం: స్థానిక నగర కాలనీకి చెందిన సుమారు 100 మంది టీడీపీ కార్యకర్తలు ఆ పార్టీని వీడి బుధవారం వైఎస్సార్ సీపీలో చేరారు. ఎంపీపీ పర్వత రాజబాబు ఆధ్వర్యంలో కర్నాటి అప్పారావు, నక్కా సుబ్బారావు, జలసూత్రం మల్లేశ్వరరావు, కటారి నాగ సత్యనారాయణ, ములికి రాముడుతో పాటు వంద మంది వైఎస్సార్ సీపీలో చేరారు. వీరికి ఎంపీపీ రాజబాబు పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు. పార్టీ విజయానికి కృషి చేయాలని సూచించారు. వచ్చే ఎన్నికల్లో ప్రత్తిపాడు ఎమ్మెల్యేగా వరుపుల సుబ్బారావు, కాకినాడ ఎంపీగా చలమలశెట్టి సునీల్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పర్వత వివేక్ తదితరులు పాల్గొన్నారు.

760 మంది విద్యార్థులకు కంటి పరీక్షలు

జగ్గంపేట: స్థానిక ప్రభుత్వోన్నత పాఠశాల విద్యార్థులకు బుధవారం కాకినాడ కిరణ్ కంటి ఆసుపత్రి సహకారంతో కంటి పరీక్షలు నిర్వహించారు. పాఠశాల హెచ్‌ఎం టీవీఎస్ రంగారావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిబిరంలో 760 మంది విద్యార్థులకు కంటి పరీక్షలు చేశారు. జగ్గంపేట సీఐ లక్ష్మణరావు, కిరణ్‌కంటి ఆసుపత్రి వైద్యులు, పద్మశ్రీ అవార్డు గ్రహీత సంకురాత్రి చంద్రశేఖర్ ముఖ్యఅతిథులుగా పాల్గొని 110 మంది విద్యార్థులకు కళ్లజోళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ బాల నేత్రబంధు కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు కంటి పరీక్షలు చేసి అవసరమైన వారికి ఉచితంగా కళ్లజోళ్లు అందజేశామని తెలిపారు. కంటి సమస్యలు ఉన్న విద్యార్థులు శ్రీకిరణ్ కంటి ఆసుపత్రిలో ఉచితంగా ఆపరేషన్లు చేస్తామన్నారు. కిరణ్ కంటి ఆసుపత్రి అందిస్తున్న ఉచిత సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

క్రైస్తవుల సంక్షేమానికి సీఎం జగన్ కృషి

రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు జాన్సన్



జగ్గంపేటలో కమ్యూనిటీ హాలు నిర్మాణ పనులను పరిశీలిస్తున్న జాన్సన్

జగ్గంపేట: క్రైస్తవుల సంక్షేమానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేసిన కృషి, అందించిన సహకారం మరువలేనివని రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు మేడిద జాన్సన్ అన్నారు. ఎన్నికల నేపథ్యంలో క్రైస్తవులను సమన్వయ పరిచేందుకు గాను బుధవారం ఆయన జగ్గంపేట వచ్చారు. తొలుత జగ్గంపేటలో క్రిస్టియన్ కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులను పరిశీలించారు. క్రిస్టియన్ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన నిధులు, ఇతర ప్రముఖులు అందించిన సహకారాన్ని క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ జాన్ వెస్లీ ఆయనకు వివరించారు. ఈ సందర్భంగా జాన్సన్ మాట్లాడుతూ వచ్చే ఎన్నికలు ఎంతో కీలకమన్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేయడానికి క్రైస్తవులు కృషి చేయాలన్నారు. జగన్‌కు మళ్లీ పట్టం కడితే భవిష్యత్‌లో క్రైస్తవులకు మరింత మేలు జరుగుతుందన్నారు. కార్యక్రమంలో క్రిస్టియన్ మైనార్టీ కోర్ కమిటీ సభ్యుడు ప్రతాప్ సిన్హా, వైఎస్సార్ సీపీ క్రిస్టియన్ సెల్ జనరల్ సెక్రటరీ ఎం.స్టీఫెన్ ఆనంద్, అల్లివర్ రాయి, పార్టీ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు డి.జూషువా గిరి తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికుట్రలు చేసినా మాదే విజయం

- వైఎస్సార్ సీపీ ప్రత్తిపాడు ఎమ్మెల్యే అభ్యర్థి వరుపుల సుబ్బారావు
- ఏలేశ్వరంలో ఎన్నికల ప్రచారం



ఏలేశ్వరంలో ఎన్నికల ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి వరుపుల సుబ్బారావు

ఏలేశ్వరం: వచ్చే ఎన్నికల్లో ప్రతిపక్ష పార్టీలు ఎన్నికుట్రలు చేసినా వైఎస్సార్ సీపీదే విజయమని ఆ పార్టీ ప్రత్తిపాడు ఎమ్మెల్యే అభ్యర్థి వరుపుల సుబ్బారావు అన్నారు. పట్టణంలోని 10, 11 వార్డుల్లో బుధవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పార్టీ శ్రేణులతో కలిసి ఆయా వార్డుల్లో గడపగడపకు వెళ్లి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరించారు. ప్రస్తుతం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు కొనసాగాలంటే సీఎం జగన్‌కే మళ్లీ పట్టం కట్టాలన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీలు ప్రజలను మభ్యపెట్టేందుకు ఎన్ని ప్రయత్నాలు చేసినా ఫలితం ఉండదన్నారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ 175/175 అసెంబ్లీ స్థానాలు, 25/25 పార్లమెంట్ స్థానాల్లో విజయం సాధించడం ఖాయమన్నారు. పార్టీ నాయకులు శిడగం వెంకటేశ్వరరావు, సామంతుల సూర్యకుమార్, పైల విజయ్‌కుమార్, కోరాడప్రసాద్, సుంకర రాంబాబు, తొండారపు రాంబాబు, జువ్విన వీర్రాజు, చందక కిరణ్ వివిధగ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు పార్టీశ్రేణులు పాల్గొన్నారు.

సమస్యాత్మక గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు



కాట్రావులపల్లిలో సీసీ కెమెరాల ఏర్పాటును పరిశీలిస్తున్న సీఐ లక్ష్మణరావు

జగ్గంపేట: మండలంలోని సమస్యాత్మక గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు ద్వారా నిఘా పెంచామని జగ్గంపేట సీఐ లక్ష్మణరావు తెలిపారు. జగ్గంపేటకు చెందిన దేవి ఫిషరీస్ సహకారంతో కాట్రావులపల్లి, జగ్గంపేట గ్రామాల్లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను బుధవారం ఆయన పరిశీలించారు. సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడం ద్వారా ఆయా గ్రామాలపై నిరంతరం పర్యవేక్షణ ఉంటుందన్నారు. ఎన్నికల నేపథ్యంలో ఎవరైనా శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో జగ్గంపేట ఎస్సై నాగార్జునరాజు, దేవి ఫిషరీస్ పీఆర్‌ఓ ఆకాష్ పాల్గొన్నారు.

పింఛనుదారులకు మళ్లీ పాత రోజులు!

- వలంటీర్ల సేవలు నిలిచిపోవడంతో ప్రారంభమైన కష్టాలు
- పింఛన్ల కోసం సచివాలయాల వద్ద పడిగాపులు



గజ్జనపూడి సచివాలయం వద్ద పింఛను కోసం పడిగాపులు కాస్తున్న లబ్ధిదారులు



కిర్లంపూడి సచివాలయంలో లబ్ధిదారులకు పింఛన్లు అందజేస్తున్న సచివాలయ సిబ్బంది

ప్రత్తిపాడు రూరల్: ప్రతిపక్షాల పుణ్యామా అని పింఛనుదారులకు మళ్లీ పాత రోజులు వచ్చాయి. కష్టాలు ప్రారంభమయ్యాయి. టీడీపీ సానుభూతిపరులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎన్నికల కమిషన్ వలంటీర్ల సేవలను అర్ధాంతరంగా నిలిపివేస్తూ ఆదేశాలు ఇచ్చింది. దీంతో ప్రతి నెలా వలంటీర్ల ద్వారా జరిగే ఫింఛన్ల పంపిణీ నిలిచిపోయింది. ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యేంత వరకూ వలంటీర్ల స్థానంలో సచివాలయ సిబ్బంది పింఛన్ల పంపిణీ చేయనున్నారు. పింఛను లబ్ధిదారులు గ్రామ సచివాలయాలకు వెళ్లి పింఛన్లు తెచ్చుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. మండలవ్యాప్తంగా 11,981 మంది పింఛనుదారులకు రూ.3,56,42,000 పంపిణీ చేయాల్సి ఉంది. కాగా బుధవారం సచివాలయాల ద్వారా పింఛన్ల పంపిణీని ప్రభుత్వం ప్రారంభించింది. తొలిరోజు కేవలం ఐదు వందల పింఛన్లు మాత్రమే పంపిణీ చేశారు. గతంలో తొలిరోజే 70 శాతం పింఛన్లు పంపిణీ జరిగేదని, మూడు రోజుల్లో పింఛన్ల పంపిణీ పూర్తయ్యేదని ఎంపీడీఓ డేవిడ్ రాజ్ తెలిపారు. మరో మూడు రోజుల పాటు గ్రామ సచివాయాల్లో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 7 గంటల వరకూ పింఛన్లు పంపిణీ చేయనున్నట్లు ఆయన వివరించారు. వలంటీర్ల సేవలు నిలిచిపోవడంతో పింఛన్ల పంపిణీ ఆలస్యమవుతుందని చెప్పారు. అబ్ధిదారులందరికీ పింఛన్లు పంపిణీ చేస్తామని తెలిపారు.

సచివాలయాల్లో పింఛన్ల పంపిణీ

కిర్లంపూడి: మండల వ్యాప్తంగా గ్రామ సచివాయాల్లో బుధవారం సామాజిక పింఛన్లు పంపిణీ చేశారు. మండలంలోని 19 పంచాయతీ పరిధిలో సుమారు 11472 మంది పింఛన్ లబ్ధిదారులు ఉన్నారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు వలంటీర్లు తమ విధులకు దూరంగా ఉంటున్నారు. ఒకటో తేదీ ఉదయాన్నే వలంటీర్లు లబ్ధిదారుల ఇంటికి వెళ్లి పింఛను సొమ్ము అందజేసేవారు. ఇప్పుడు ఆ పరిస్థితి లేకపోవడంతో బుధవారం మండుటెండలో సచివాలయాలకు వెళ్లి పింఛన్లు తీసుకున్నారు. తొలిరోజు మండలంలోని సుమారు 1200 మందికి పింఛన్లు అందజేసినట్టు ఎంపీడీఓ బడే రాజేశ్వరరావు తెలిపారు.